# వాస్తవం డెయిలీ.కామ్

ఆదివారం 24.05.2026

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



విలేకర్లు కావలెను

సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వంలో వెలువడుతున్న అశేష పాఠకాదరణ ఉన్న

వాస్తవం జనోదయ

తెలుగు దినపత్రికలకు

విలేకర్లు కావలెను.



సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వంలో

9618616110, 8074124190




# జేఈఈ-నీట్ విలీనం

**జాతీయ స్థాయిలో ఏకీకృత ప్రవేశ పరీక్షకు కేంద్రం యోచన**

**న్యూఢిల్లీ:** దేశంలో ఇంజినీరింగ్, వైద్య విద్య ప్రవేశాల కోసం ఒకే విధమైన జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షను ప్రవేశపెట్టే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. నీట్-యూజీ 2026 పేపర్ లీక్ ఉదంతం నేపథ్యంలో పరీక్షా విధానాల్లో సంస్కరణలపై చర్చించేం దుకు ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీకి అధికారులు ఈ ప్రతిపాదనను వెల్లడించారు. ఇస్రో మాజీ చైర్మన్ రాధాకృష్ణన్ నేతృత్వం లోని హై లెవెల్ కమిటీ సిఫార్సుల మేరకు ఈ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహించే పరీక్షల్లో సంస్క రణల కోసం ఈ కమిటీ ఒక సమగ్ర రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసింది. ఇం దులో భాగంగా అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశ పరీక్షల న్నింటినీ ఒక గొడుగు కిందకు తీసుకురాను న్నారు. ఈ విధానం అమల్లోకి వస్తే జేఈఈ, నీట్ వంటి పరీక్షలను ఒకే ఫ్రేమ్‌వర్క్ కింద నిర్వహించవచ్చు. ఈ ఆలోచనకు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు మద్దతు తెలిపారు.




# ప్లే ఆఫ్స్ రేసులో పంజాబ్



ఎట్టకేలకు లీగ్ దశ ఆఖరి మ్యాచ్‌లో విజయంతో పంజాబ్ కింగ్స్ ఊపిరి పీల్చుకుంది. వరసగా ఆరు ఓటములతో ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారిన వేళ లక్నో సూపర్ జెయింట్స్‌పై భారీ విజయం సాధించింది. లక్నో నిర్దేశించిన 197 పరుగుల ఛేదనలో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(69) అర్ధ శతకంతో మెరవగా.. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(101 నాటౌట్) తొలి శతకంతో కదం తొక్కాడు. ప్రత్యర్థి బౌలర్లను ఎడాపెడా ఉతికేసిన ఈ ద్వయం శతక భాగస్వామ్యంతో విజయానికి బాటలేసింది. మొత్తంగా ఏడో విజయం.. 5 పాయింట్లతో నాలుగో స్థానంలోకి దూసుకెళ్లింది పంజాబ్.పంతొమ్మిదో సీజన్‌లో పంజాబ్ కింగ్స్ అదిరే విజయంతో లక్నోకు భారీ స్కోర్ కొట్టనిచ్చిన పంజాబ్ కింగ్స్‌కు ఆదిలోనే షమీ షాకిచ్చాడు. తొలి బంతికే అర్జున్ టెండూల్కర్ క్యాచ్ పట్టడంతో ప్రియాన్ష్ ఆర్య(0) ఔటయ్యాడు. ఆ తర్వాతి ఓవర్లో కూపర్ కొన్నొల్లి(18)ని బౌల్డ్ చేసిన రెండో వికెట్ అందించాడు షమీ. వెంటవెంటనే కీలక వికెట్లు పడడంత ప్రభ్‌సిమ్రన్ సింగ్(69), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(101 నాటౌట్ : 51 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్లు)లు ఆచితూచి ఆడారు. రథ్వీ ఓవర్లో ఫోర్, సిక్సర్‌తో రన్స్ రాబట్టగా పంజాబ్ పవర్ ప్లేలో 65 పరుగులు చేసింది.పవర్ ప్లేలో నింపాదిగా ఆడిన అయ్యర్, ప్రభ్‌సిమ్రన్ జోడీ లక్నో బౌలర్లకు చుక్కలు చూపించింది. విధ్వంసక ఆటతో అర్ధ శతకం బాదిన ప్రభ్‌సిమ్రన్ 62 పరుగుల లైఫ్ లభించింది. ప్రిన్స్ యాదవ్ ఓవర్లో అతడు ఆడిన బంతిని బదొని క్యాచ్ అందుకున్నాడు. కానీ, బదొని చేతిలో ఉండగానే బంతి నేలకు తాకడంతో టీవీ అంపైర్ నాటౌటిచ్చాడు. అయితే.. అర్జున్ టెండూల్కర్(1-36) సూపర్ యార్కర్‌తో అతడిని వెనక్కి పంపి మూడో 140 పరుగుల భాగస్వామ్యాన్ని విడదీశాడు. ఆ తర్వాత సూర్యాన్ష్ శెడ్గే(9 నాటౌట్) తోడుగా అయ్యర్ జట్టును గెలిపించాడు. విజయానికి 3 పరగులు అవసరమవ్వగా సిక్సర్ బాదిన అయ్యర్ సెంచరీ పూర్తి చేసుకోగా ఏడు వికెట్ల తేడాతో నెగ్గిన పంజాబ్ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది.




## రెండో విడత

# ఇందిరమ్మ ఇళ్లకు ఆమోదం

**గోదావరి పుష్కరాలకు రూ.1,000 కోట్లు..!**

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం 2 లక్షల 50 వేల మంది పేద కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి క్యాబినెట్ అంగీకరించింది. ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. అలానే గోదావరి పుష్కరాలకు రూ.1,000 కోట్లు, రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని క్యాబినెట్ తీర్మానించింది. సచివాలయంలో శనివారం భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేబినెట్ మంత్రులు అభివృద్ధికి సంభందించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించి గోడలు, శ్లాబు దశలో నిలిచిపోయిన వాటిని కూడా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పునాదులు పూర్తయి గోడలు, శ్లాబు పడని ఇళ్లకు రూ.3 లక్షలు, గోడలు పూర్తయి శ్లాబు నిలిచిపోయిన ఇళ్లకు రూ.2 లక్షలు చొప్పున అందిస్తాం. అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసేందుకు నియోజకవర్గానికి 500 ఇళ్లకు చొప్పున నిధులు కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానించింది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

# ఎండలపై హై అలర్ట్

**48 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలు**

**భిన్న వాతావరణ సంక్షోభంలో భారత్**

**న్యూఢిల్లీ, మే 23:** దేశంలో మండుటెండలు 48 డిగ్రీలకు చేరుకొన్నాయి. ఈ నెల 28 వరకు ఎండల తీవ్రత కొనసాగుతుందనిడప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) శనివారం హై అలర్ట్ జారీ చేసింది. మరోవైపు ఒకేసారి రెండు విభిన్నమైన వాతావరణ పరిస్థితులను దేశం చూస్తున్నది. ఉత్తర భారతంలోని మైదాన ప్రాంతాలను తీవ్రమైన వడగాలులు దహించి వేస్తుండగా అనేక ఇతర ప్రాంతాలలో రుతు పవనాలకు ముందు జరిగే కార్యకలాపాలు తీవ్రమవుతున్నాయి.రానున్న 12 గంటల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 70 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని 14 రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది. రానున్న రోజుల్లో ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం, పలు ఈశాన్య రాష్ట్రాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. తీవ్రమైన ఎండల కారణంగా ప్రజల దైనందిన జీవితం తీవ్రంగా ప్రభావితమైంది. డీహైడ్రేషన్, వడదెబ్బ, సంబంధిత అనారోగ్యాలతో బాధ పడుతున్న రోగుల సంఖ్య దవాఖానల్లో పెరిగినట్లు సమాచారం.



# పదోన్నతులకు డిప్యుటేషన్ తప్పనిసరి

**తెలంగాణ పోలీస్ శాఖ ఆదేశాలు**

**హైదరాబాద్, మే 23:** తెలంగాణ పోలీస్‌శాఖలో ఎస్సైలు, ఇన్‌స్పెక్టర్ల పదోన్నతుల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. డిప్యుటేషన్ కాలం పూర్తిచేయని అధికారులకు ఇకపై ప్రమోషన్లు ఇవ్వబోమని డీజీపీ కార్యాలయం స్పష్టంచేసింది. ఈ మేరకు గురువారం ఉన్నతాధికారులు సర్క్యులర్ జారీచేశారు.పోలీస్ శాఖలో సివిల్ ఎస్సైలు, ఇన్‌స్పె క్టర్లు ప్రత్యేక విభాగాల్లో కనీసం రెండేండ్లపాటు డిప్యుటేషన్‌పై విధులు నిర్వహించాలి. ఈ నిబం ధనను పాటించని వారి పదోన్నతి కేసులను పరిగణ నలోకి తీసుకోబోమని పేర్కొన్నారు. ప్రస్తు తం పదో న్నతుల జోన్‌లోకి వచ్చే అధికారుల వివరాలను సేకరించాలని మల్టీజోన్, జోనల్ అధికారులకు సూచించారు. 2026-27, 2027-28 ప్యానెల్ సంవత్సరాల్లో ఖాళీలు ఎన్ని ఉంటాయో అంచనా వేసి, సీనియారిటీ, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం అధికారులను ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఇకపై పదోన్నతి పొందిన అధికారులను లా అండ్ ఆర్డర్, క్రైమ్, ట్రాఫిక్ స్టేషన్లలో కాకుండా ప్రత్యేక విభాగాల్లో నే డిప్యుటేషన్‌పై నియమించనున్నట్టు స్పష్టంచేశారు. శాఖలోని ప్రత్యేక యూనిట్లు, శాఖ వెలుపల ఉన్న విభాగాల్లోనూ ఈ డిప్యుటేషన్ అమ లు చేయను న్నారు. ఇప్పటికే ప్రత్యేక విభాగాల్లో పనిచేసి నిర్దిష్ట కాలాన్ని పూర్తిచేసిన అధికారులను తిరిగి పిలిపించి, వారి స్థానాల్లో ఇతర అర్హులైన అధికారులను రొటే షన్ పద్ధతిలో పంపాలని పోలీసు ఉన్నతాధికారులు సూచించారు.




# మూడోసారి పెట్రో వడ్డన

**డీజిల్‌పై 91, పెట్రోల్‌పై 87 పైసలు పెంచుతూ నిర్ణయం**

**ఒక కిలో సీఎన్‌జీ ధరపై ఒక రూపాయి బాదుడు**

**న్యూఢిల్లీ, మే 23:** దేశంలో ఇంధన ధరలు పది రోజుల వ్యవధిలో మూడోసారి పెరిగాయి. దేశ రాజధానిలో పెట్రోల్ ధర లీటర్‌కు 87 పైసలు పెరిగింది. దీంతో అక్కడ దాని ధర రూ.98. 64 నుంచి రూ. 99.51కి పెరిగింది. డీజిల్ రేటు లీటర్‌కు 91 పైసలు పెరిగి రూ.91.58 నుంచి రూ.92.49కి చేరుకుంది. సీఎన్‌జీ ధరను రూ.1 పెంచారు. కాగా, మే 15న లీటర్‌పై రూ.3 పెరుగగా మే 19న 90 పైసలు పెరిగింది. మొత్తమ్మీద ఇప్పటివరకు లీటర్‌పై దాదాపు రూ.5 పెరిగినట్లయింది.



# భద్రాచలంలో ఘనంగా దుర్గా రమేష్ 14వ వర్ధంతి

## నివాళులర్పించిన సిపిఐ డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వర్లు



వాస్తవం : భద్రాచలం

భద్రాచలం సిపిఐ డివిజన్ కార్యాలయంలో మాజీ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, సిపిఐ నాయకులు వాతాడి దుర్గా రమేష్ 14 వ వర్ధంతి సభను ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా సిపిఐ డివిజన్ కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు దుర్గా రమేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రాచలం డివిజన్‌లో సిపిఐ పార్టీ ఎదుగుదలలో దుర్గా రమేష్ పాత్ర కీలకమన్నారు. గిరిజన గ్రామాలలో ప్రజల్లో, కార్యకర్తల్లో ఆయనకు మంచి గుర్తింపు ఉందని, వ్యవసాయ కార్మిక సంఘాల్లో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని కొనియాడారు. దుర్గా రమేష్ లేని లోటు పార్టీకి తీరని నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, పార్టీ కార్యకర్తలు అందరూ కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సీనియర్ నాయకులు వాతాడి దుర్గారావు, భాస్కరరావు, మారెడ్డి శివాజీ, నరసింహమూర్తి, బచ్చు శ్రీనివాస్, ఏఐవైఎఫ్ నాయకులు సాధనపల్లి సతీష్, కుక్కిరేణి అశోక్ కుమార్, నారపొంగు యేసు, పసుపులేటి సాయి, కుమారి, మహమ్మద్ వలి, దాసరి శేఖర్, సీతా రామరాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డెయిరీ సహకారంతో ఉచిత జొన్నల పంపిణీ



వాస్తవం : మోత్కూర్

పాలడుగు గ్రామ శివ శంకర్ పాల ఉత్పత్తిదారుల సంఘం (మదర్ డైరీ )వారి ఆధ్వర్యంలో పాడి రైతులకు ఉచిత జొన్నలు పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా సంఘ ఛైర్మెన్ ఎల్ల భగవంతు మాట్లాడుతూ,గత ఆరు నెల ల నుండి పెండింగ్లో ఉన్న రైతుల బకాయి బిల్లులను చీణ ణదీ( నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు ) వారి సహకారంతో బిల్లులను చెల్లిస్తూ,పాడి రైతుల అభివృద్ధి కొరకు బిజినెస్ ఒప్పందాలు జరిగాయని,అందులో భాగంగానే ఈ నెలలో 7 బకాయి బిల్లులను చెల్లించి,మిగతా రావాల్సిన బిల్లులు ఈ నెల చివరి వరకు చెల్లిస్తారని తెలియజేశారు. పాల ఉత్పత్తిలో రైతులను బలోపేతం చేయుటకు గేదె పాల కిలో వెన్నకు 806నుండి 836 రూపాయలకు,ఆవు పాల ఘనపదార్థాలకు 303 నుండి 313 రూపాయలకు పెంచడం జరిగినది.ఈ లెక్కల్లో పాతరేట్లకు లీటర్ పాలకు 1--50 పైసలు పెంచడం జరిగినది.రానున్న రోజుల్లో డెయిరీ రైతుల ఎదుగుదల కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఒక గేదెను మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా రైతుకు అందజేయుటకు ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నట్లు,సంస్థ పెద్దల నుంచి సమాచారం ఉన్నది. కాబట్టి రైతులందరూ మదర్ డైరీలో పాలు పోసి తాము,తమ సంస్థ అభ్యున్నతికి పాటు పడాలని తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు ముప్పిడి శ్రీను,చెల గొల్ల మచ్చగిరి,మర్రిపెల్లి యాదయ్య, బరిగెల శేఖర్,దుడ్డ వెంకన్న, ముక్కామల శ్రీశైలం, ముక్కాల రాములు,కొంగరి బాలరాజు,మర్రిపెల్లి లక్ష్మమ్మ, సంఘ సెక్రటరీ ఉప్పేష్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు జైపూర్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు

## డాగ్ స్క్వాడ్, యాంటీ నార్కోటిక్స్ వింగ్‌తో ఆకస్మిక దాడులు సీఐ నవీన్ కుమార్, ఎస్సై భూమేష్



వాస్తవం : జైపూర్

రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.జైపూర్ బస్టాండ్, ఇందారం బస్టాండ్ మరియు పరిసర ప్రాంతాల్లో జైపూర్ పోలీసులు, మంచిర్యాల యాంటీ నార్కోటిక్ వింగ్, నార్కోటిక్ స్నిఫర్ డాగ్ స్క్వాడ్ సమన్వయంతో ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.హోటళ్లు, పాన్ షాపులు, అనుమానాస్పద ప్రదేశాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి, మత్తు పదార్థాలు, చిన్నపిల్లలకు మత్తు కలిపిన చాక్లెట్లు, గుట్కా, సిగరెట్లు వంటి నిషేధిత వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జైపూర్ సీఐ నవీన్ కుమార్, ఎస్సై భూమేష్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై భూమేష్ మాట్లాడుతూ, “యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలి. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి” అని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో యాంటీ నార్కోటిక్ వింగ్ సిబ్బంది, జైపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు 50% సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ




వాస్తవం : మద్దూరు

మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో శుక్రవారం 50% సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు జనము మరియు జీలుగా పంపిణీ చేశారు. ఈ విత్తనాల వాడకంతో భూసారం పెరిగి, రసాయన ఎరువుల వాడకం తగ్గుతుందని, పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు.ప్రస్తుతం మద్దూరు మండల కేంద్రంలో 150 బస్తాలు జనము, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో 130 బస్తాలు జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయి.జనము 40 కిలోల బస్తా రూ. 3110,జీలుగా30 కిలోల బస్తా రూ. 2452రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పచ్చిరొట్ట పంటలు సాగు చేసి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, రైతులు మధుసూదన్ రెడ్డి, సిద్దిక్, రాజు మరియు ఏఈవోలు రాజు, కల్పన, అనూష పాల్గొన్నారు.

# మోత్కూర్ నుండి రాజన్న గూడెం వరకు అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు పనులు పూర్తి చేయాలని ఏఐఎస్ఎఫ్ ధర్నా





వాస్తవం : మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మోత్కూర్ ను ండి రాజన్న గూడెం వరకు అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు పనులు పూర్తి చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రోడ్డు పై బైఠాయించి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ రహదారి పనులు నిలిచిపోవడం తో ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు గుంతలు గుంతలుగా ఉండి ప్రమాదాలు జరుగుతున్నాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ గారు మోత్కూర్ మున్సిపాలిటీని దత్తత తీసుకుంటానని ఎన్నికలలో హామీ ఇచ్చి రోడ్డు వేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురిఅవుతున్నారని , ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఎంపీ చొరవ తీసుకొని రోడ్డు పనులు పూర్తి చేసి మోత్కూర్ టు భువనగిరి రూట్ లో నడిచే బస్సులను రాజన్న గూడెం స్టేజి వద్ద ఆపాలని కోరారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జిట్టా గౌతం మాట్లాడుతూ ఇప్పటికైనా రోడ్డు పనులు పూర్తి చేయకపోతే విడతల వారీగా ప్రజలను విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి నవీన్, సువ్వి కరుణాకర్, రవి మహవీర్ కొంగరి నవదీప్ తదితరులు పాల్గొన్నారు

# రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తాం

### ఐకెపీ సెంటర్ల తనిఖీలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

వాస్తవం : మాడుగులపల్లి

మాడ్గులపల్లి మండలం లోని పాములపాడు, చిరుమర్తి, ఆగామోత్కూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకెపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి శనివారం అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వసతులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరియు తూకాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన స్థానిక రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతేనని, నియోజకవర్గంలోని రైతులు పండించిన ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఐకెపీ సెంటర్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని



అధికారులను ఆదేశించారు. ఎవరైనా తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు తూకాల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రమణారెడ్డి , ఏపీఎం మధుసూదన్, ఐకెపీ సీసీలు, వీఓఏలు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక సర్పంచులు కుసుకుంట్ల అంజయ్య, అండెం రేణుక యాదయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# బ్రహ్మం గారి మఠంకు బయల్దేరిన స్వర్ణకారులు



వాస్తవం : మోత్కూర్

శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు అనంతరం దైవ దర్శనం కొరకు ఈరోజు స్థానిక మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లోని కడప జిల్లా మైదుకూరు గ్రామంలోని బ్రహ్మం గారి మఠం యాత్రకు స్వర్ణకారులందరూ బయలుదేరారు. మోత్కూరు ప్రాంతంలో బ్రహ్మంగారి గుడి పునర్నిర్మాణం జరపాలని కాలజ్ఞానం బోధించిన విష్ణు స్వరూపుడు ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటూ యాత్రను ప్రారంభించారు. అధ్యక్షులు అక్కనపల్లి వెంకటాచారి గుడి నిర్మాణానికి అందరూ ఆర్థికంగా సహకారం చేయాలని పిలుపునిచ్చారు. యాత్రలో ప్రధాన కార్యదర్శి ఎం జయ ప్రసాద్, కోశాధికారి మోత్కూరు జగన్ , సజ్జనం నాగభూషణం,నరసింహా చారి మనోహర్,అనిల్, శంకర్, ఆంజనేయులు , నవీన్, మోహనా చారి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

వాస్తవం : మాడుగులపల్లి

మండల కేంద్రంలో రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి, స్వీట్లు మరియు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పుల్లెంల సైదులు, స్థానిక సర్పంచ్ ఆర్రూరి నరేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, గడ్డం పురుషోత్తం రెడ్డి, కల్లు శ్రీనివాస్ రెడ్డి,చేపూరి సత్యనారాయణ,ఉగ్గిడి సత్యనారాయణ,దైదకృష్ణ కా



ంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి రూ.30 వేల ఆర్థిక సహాయం అందించిన కొమ్మూరి



వాస్తవం : దూల్మిట్ట

జనగామ నియోజకవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దుల్మిట్ట మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన దూలం మల్లేష్ గౌడ్‌కు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రూ. 30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ప్రజా పాలనలో భాగంగా దూలం మల్లేష్ గౌడ్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని కోరిన వెంటనే స్పందించిన ప్రతాప్ రెడ్డి రూ. 30 వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా పాలనలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అవసరంలో ఉన్న ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# చదువుతో పాటు కుల వృత్తికి గౌరవం, తాటి చెట్టు గీసి కులవృత్తిని కాపాడిన యువ గౌడ్

### మడ్డి హేమసుందర్ గౌడ్

### అంతర్గాం మండలంలోని గౌడ కులస్తులకు అతి చిన్న వయసులోనే కులవృత్తిని ఆచరిస్తూ ఆదర్శంగా నిలిచిన యువ గౌడ్ మడ్డి హేమంత్ గౌడ్

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామం బ్రాహ్మణపల్లి గ్రామంలో మడ్డి హేమసుందర్ గౌడ్ తండ్రి మహేష్ గౌడ్ వారసత్వంగా వచ్చే కుల వృత్తికి నేను కట్టబడి ఉంటానని అతి చిన్న వయసు నుండి అంటే సుమారు 15 సంవత్సరాల వయస్సు గల అబ్బాయి మడ్డి హేమసుందర్ గౌడ్ ఈత చెట్టు,తాటి చెట్టు ఎక్కి కులవృత్తి నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మడ్డి హేమసుందర్ గౌడ్ తండ్రి మహేష్ గౌడ్ ప్రస్తుతం రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం పూర్తిచేసుకుని రెండవ సంవత్సరంలోకి అడుగు పెడుతూ మడ్డి హేమ సుందర్ గౌడ్ తాను గత సంవత్సర కాలం నుండి తన పెద్దబాబు అయినటువంటి భాస్కర్ గౌడ్ తనకి ఈత చెట్టు గీయడం, తాటి చెట్టు ఎక్కడం నేర్పించడం జరిగింది. ఈ వృత్తిని నేర్పినటువంటి మా పెద్దబాపు భాస్కర్ గౌడ్ పెద్దనాన్నను ఎప్పటికీ కూడా మర్చిపోనని యావత్ తెలంగాణలో ప్రతి గౌడ కులస్తులు పెద్దలు, చిన్నలు మన కులవృత్తిని మర్చిపోవద్దని, మన యువకులం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో కాలేజీలలో విద్యాభ్యాసం కొనసాగించి ప్రైవేటు సంస్థలు, ప్రభుత్వ సంస్థల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించిన కూడా మన తాతల, ముత్తాతల నుండి వచ్చినటువంటి కులవృత్తిని మర్చిపోకుండా ప్రతి ఒక్కరం కూడా కులవృత్తిని నేర్చుకొని తాతల ముత్తాతల, తండ్రుల పేరు కాపాడాలని కులవృత్తిని కాపాడాలనె ఉద్దేశంతో





నేను మా పెద్దబాపు మడ్డి భాస్కర్ గౌడ్ సహకారాలతో నేర్చుకొని కులవృత్తిని కొనసాగించడం జరుగుతుంది. కావున యావత్ తెలంగాణలోని యువకులు మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి మన కులవృత్తిని మనం నేర్చుకుని తాతలకు, తండ్రులకు చేదోడువాదోడుగా ఉండాలని యావత్ తెలంగాణలోని యువకులకు, పెద్దవారికి నేను ఒక చిన్న వాడిగా మీకు ఒక సందేహం ఇస్తున్నట్లు మడ్డి హే మసుందర్ గౌడ్ తెలిపారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జీలుగు విత్తనాల పంపిణీ



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సబేరా బేగం, ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ జీలుగు విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరుస కృష్ణ హరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ జంగిడి సత్తయ్య, పిల్లి కిషన్‌తో పాటు డైరెక్టర్లు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వాహనాల సంఖ్యను పెంచాలి

**లోడింగ్, అన్ లోడింగ్ మరింత వేగంగా చేయాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**కొనుగోలుప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్**



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరం ఉన్న చోట వాహనాల సంఖ్యను మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాల తరలింపునకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చేలా చూడాలని జిల్లా రవాణా శాఖ అధికారి ని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్, అపరెల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,హమాలీల సంఖ్య పెంచాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, సేవలు అందించాలని ఆదేశించారు.ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# చంద్రగిరిలో తప్పిన అగ్ని ప్రమాదం



వాస్తవం : వేములవాడ

వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామంలోని రైతుల పొలాల్లో శనివారం అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. పొలాల్లోని గడ్డి, వ్యర్థాలకు నిప్పు అంటుకోవడంతో మంటలు వేగంగా విస్తరించాయి. గమనించిన స్థానికులు వెంటనే గ్రామ సర్పంచ్ ముత్త సంజన–మహేష్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న సర్పంచ్ సంజన –మహేష్ వెంటనే స్పందించి అగ్నిమాపక శాఖ, పోలీసులకు సమాచారం ఇచ్చారు. అదే సమయంలో గ్రామ యువకులను సమీకరించుకుని సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అధికారులు వచ్చేలోపే స్థానిక యువకులతో కలిసి మంటలు పక్క పొలాలకు వ్యాపించకుండా సర్పంచ్ అప్రమత్తంగా వ్యవహరించారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు చేరుకోవడంతో అందరు కలిసి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పిందని రైతులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంజన– మహేష్ మాట్లాడుతూ....రైతులు, ప్రజలు పొలాల వద్ద అగ్నిప్రమాదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాద సమయంలో వెంటనే స్పందించి సహకరించిన అగ్నిమాపక, పోలీస్ సిబ్బందికి, అలాగే సమర్థవంతంగా పనిచేసిన గ్రామ యువతకు కృతజ్ఞతలు తెలిపారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే**



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠినచర్యలు తప్పదని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతే జరిమానాలు, జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 85 మందిపై , మద్యం సేవించి వాహనాలు నడిపిన 50 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ...ప్రజాశాంతి భద్రతలు,రోడ్డు ప్రమాదాల నివరణయే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం , మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచుతున్నామని, అందులో భాగంగానే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో లైటింగ్ తక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి అక్కడ మరింత సమర్థవంతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని,ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పరిధిలో ప్రతి రోజుల వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుదనిమద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ పరిశీలన



వాస్తవం : తంగళ్లపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం పాపాయిపల్లి, లక్ష్మీపూర్, చింతలఠాణా,చీర్లవంచ, గోపాల్ రావుపల్లి కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు.. ఎంత తరలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా చేయాలని సూచించారు. వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు.ధాన్యం లోడింగ్, మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.పరిశీలనలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, తహసీల్దార్ సుజాత, ఏపీఎం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక



వాస్తవం : హుస్నాబాద్

సిద్దిపేట జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాగా హుస్నాబాద్ డివిజన్ ప్రైవేటు వ్యాయామ విద్య అసోసియేషన్ కార్యవర్గ సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన అనంతరం ఈ నూతన కార్య వర్గాన్ని ఎన్నుకోవడం గమనార్హం. హుస్నాబాద్ డివిజన్ ప్రైవేట్ వ్యాయామ విద్య అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస యాదవ్, ఉపాధ్యక్షులు అరవింద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, కోశాధికారి సంపత్, జాయింట్ సెక్రటరీలు లక్ష్మీనారాయణ, రాజేష్, కార్యవర్గ సభ్యులుగా వంశీకృష్ణ, మహేష్,వంశీ, అజయ్‌లను ఎన్నుకున్నట్లు అధ్యక్షులు తెలిపారు. అయితే నూతనంగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి యూనియన్‌కు మంచి పేరు తీసుకురావాలన్నారు.

# బీరప్ప పండుగకు కాంగ్రెస్ నేతలకు ఆహ్వానం



వాస్తవం : తంగళ్లపల్లి

ప్రజల్లో సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలో జరిగే బీరప్ప కామరాతిల కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్,కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి లను ఆహ్వానించిన కురుమ గొల్ల సేవ సంఘం.ఆహ్వానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్,గ్రామ శాఖ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు నక్క రవి,కృష్ణారెడ్డి,అమరగొండ ప్రశాంత్,లింగంపల్లి రాజు,పెద్ది రాజు కురుమ గొల్ల సంఘం సేవ సంఘం అధ్యక్షుడు కాసాని శ్రీనివాస్,నాయకులు తదితరులు ఉన్నారు.

వాస్తవం



# అందోల్ చెరువు కట్టకు మహర్దశ

## ప్రతిపాదనలకు పరిశీలించిన అధికారులు



**వాస్తవం : అందోల్**

అందోల్ చెరువు కట్ట కు మహర్దశ పట్టనుంది.అందోల్ ఐబీ నుండి జోగిపేట చెరువు దగ్గర పాత టిడిపి ఆఫీస్ వరకు చెరువు కింద భాగం నుండి పైవరకు ఎలాంటి చెట్లు ముళ్ల పొదలు పెరగకుండా లెవెలింగ్, వాకింగ్ ట్రాక్ అయ్యప్ప టెంపుల్ నుండి బతుకమ్మలు ఆడే స్థలం వరకు సీసీరోడ్డు బతుకమ్మ ఘాట్ అద్భుతమైన రీతిలో ఏర్పాటు కాభోతున్నది.దీని కోసం మంత్రి ఆదేశాల మేరకు టోటల్ ఎస్టిమేషన్ వేయడానికి శనివారం ఇరిగేషన్ అధికారు లు, ప్రతిపాదనల కోసం చెరువు కట్టను పరిశీలించారు. అక్కడ మూడు ఘాట్లు వాకింగ్ ట్రాక్, ఐమాక్స్ లైట్లు రి విట్మెంట్ పనులు కోసం వారు పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఇది పూర్తయితే చెరువు కట్ట మరో ట్యాంక్ బండ్‌గా మారి సర్వాంగ సుందరంగా తయారవుతుందని అహ్లాదకరమైన వాతావరణంలో పచ్చిక బయలతో చుపర్ లను ఆకట్టుకునే విధంగా ఏర్పాట్లకు సన్నహాలు జరు గుతున్నాయ నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణ రెడ్డి ,వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు ), మంత్రి పర్సనల్ పిఎ హన్మాండ్లు కమీషనర్ రవీందర్, ఇరిగేషన్ ఏ ఈ మజహార్, వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ , మాజీ కౌన్సిలర్ హరికృష్ణ గౌడ్ ఇతరులు పాల్గొన్నారు.

# మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, సమన్వయంతో ఈ మహిళా వారోత్సవాలను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలపై మహిళా, శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, మెప్మా శాఖల అధికారులతో శనివారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్' మాట్లాడుతూ....మహిళా వారోత్సవాల సందర్భంగా రోజూ వారీగా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మే 25 న పోషకాహార మిషన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహార వంటకాల ప్రదర్శన ఏర్పాటు చేసి, సే నో టూ జంక్ ఫుడ్ పై అవగాహన, వంటల పోటీలతో పాటు గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డులలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై అవగాహన కల్పించాలని అన్నారు. మే 26 వ తేదీన బాల్య వివాహాల నిర్మూలన తెలంగాణ లక్ష్యంగా బాల్య వివాహం -- బతుకు ఆగం పేరుతో బాల్య వివాహాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పోస్టర్లు,పాంప్లెట్లు, గోడలపై చిత్రలేఖనం, తదితర ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే గ్రామాలను గుర్తించి, మత పెద్దలు, కల్యాణ మండపాల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి,1098, 181 సేవలపై విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులకు సూచించారు.అలాగే నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారికి పాస్ బుక్ లు అందజేసి, సన్మానం చేయాలని ఆదేశించారు.మే 27 న మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు, షీ టీమ్స్ సమన్వయం, కార్యాలయాల్లో నిబంధనల అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహిళా సంఘాల సభ్యులకు లోన్ మేళా నిర్వహించాలని అన్నారు.మే 29 న జిల్లాలో నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, వీఓ భవనాలు, మెప్మా ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో క్యాంటీన్ ప్రారంభించాలని సూచించారు.ఈ నెల 30 న అమ్మ మాట అంగన్ వాడీ బాట పేరుతో అంగన్ వాడీ బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల నిండిన పిల్లలకు ప్రాథమిక పాఠశాలకు పంపించడానికి విద్యారంభం సర్టిఫికెట్లు అందజేయాలని అలాగే సూచించారు. అలాగే కొత్తగా అంగన్ వాడీ కేంద్రాలకు కొత్త పిల్లల్ని చేర్చుకోవడం, పిల్లల సంఖ్యను పెంచడానికి చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే జిల్లా స్థాయిలో జిల్లా సమాఖ్య సమావేశం నిర్వహించాలని ఆదేశించారు.ఈసమావేశంలో డీఆర్ డీఓ లక్ష్మీ నారాయణ, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ పాల్గొన్నారు.

# ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక మొబైల్ నెంబర్



**వాస్తవం : హుస్నాబాద్**

ప్రయాణికులు హుస్నాబాద్ బస్ స్టేషన్ నుండి వివిధ ప్రాం తాలకు బస్సులు వెళ్లే సమయం తెలుసుకోవడానికి మరి యు బస్సులు వెళ్లే రూట్ వివరాల కోసం ప్రత్యేకంగా మొబై ల్ నెంబర్ ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ వెంకన్న తెలి యజేశారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కాగా ప్రయాణికుల కోసం ఏర్పాటుచేసిన ఈ మొబైల్ నెంబర్ 7382852772 లో ఉదయం గం.5:00 నుండి రాత్రి గం.9:30 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. టైం పాస్ కోసం కాకుండా సమాచారాన్ని మాత్రమే తెలుసుకునే విధంగా సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. కాబట్టి హుస్నాబాద్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రయాణికులుఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని అమూల్యమైన సమాచారాన్ని తెలుసుకోవాలని, క్షేమంగా గమ్యాన్ని చేరాలని కోరారు.

# చంద్రంపేట పాఠశాల విద్యార్థులకి నగదు బహుమతి అందజేత




**వాస్తవం : సిరిసిల్ల**

పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట ఉన్నత పాఠశాల విద్యార్థులను శనివారం రోజున వెంకట్ ఫౌండేషన్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో కరీంనగర్‌లో ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. 500 పైగా మార్కులు సాధించిన చంద్రంపేట ఉన్నత పాఠశాలకు చెందిన 16 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల నగదు బహుమతితో పాటు బంగారు పతకం మరియు జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కైరి పద్మ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ కంది సుజాత, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లితండ్రులు వెంకట్ ఫౌండేషన్ కరీంనగర్ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ సహకారంతో శనివారం సనుగుల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు.సమ్మర్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా బాలికలు, మహిళలకు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కె కవిత, గ్రామ సర్పంచ్ బొడిగె లావణ్య- అనిల్ , ఉప సర్పంచ్ శనిగరపు స్వామి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, శిక్షణ అందించే ట్యూటర్ మ్యాకల సుమలత, గ్రామస్తులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలికలు, మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు వెళ్లేందుకు ఇలాంటి శిక్షణలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ప్రస్తుతం ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 20 మంది మహిళలు, బాలికలు పాల్గొనే అవకాశం కల్పించారు. పాల్గొనే వారికి సంబంధించిన ఆధార్ వివరాలు, ఫోటోలు సేకరించారు.అలాగే శిక్షణ అందించే ట్యూటర్‌కు సంబంధించిన అర్హత పత్రాలను కూడా పరిశీలించారు.ఈ కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత మహిళలు, బాలికలు, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను పొందగలరని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# దొంగతనాల ముఠా అరెస్ట్

## నిందితులను రిమాండ్‌కు తరలింపు

## సిరిసిల్ల డిఎస్పీ కె నాగేంద్ర చారి

వాస్తవం : సిరిసిల్ల

తాళాలు వేసి ఉన్న గృహాలను ఆసరా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా ను పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిరిసిల్ల డిఎస్పీ కె నాగేంద్ర చారి వెల్లడించారు. 17.5 గ్రాముల బంగారు ఆభరణాలు, 14.5 తులాల వెండి ఆభరణాలు,మూడు ద్విచక్ర వాహనాలు,ఒక ఆటో,రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసినట్లు తెలిపారు.సిరిసిల్ల డిఎస్పీ కార్యాలయంలో శనివారం డిఎస్పీ నాగేంద్రచారి వివరిస్తూ.... సిరిసిల్ల పట్టణంలోని బివై నగర్‌కు చెందిన ఆడెపు రవి ( 25 ), కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన సామల్ల బాలకిషన్( 26 )ప్రస్తుతం సుభాష్ నగర్ వేములవాడలో ఉంటుండగా, వేములవాడ అర్బన్ మండలం చింతల్ ఠాణకు చెందిన బోదాసు గోపి (19 ), సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్ కు చెందిన వేముల సాయి చరణ్ రెడ్డి (19), కోనరావుపేట మండలం కోలనూరు గ్రామానికి చెందిన గాజులవేణి అరుణ్ కుమార్ ( 23), ఇల్లంతకుంట మండలం వెల్దిపూర్ గ్రామానికి చెందిన మూల అభిలాష్ (19 ) ప్రస్తుతం విద్యనగర్ లో ఉంటుండగా, వేములవాడ ముంపుకు రామాయణ అనుపురం గ్రామానికి చెందిన శీలం సంతోష్ రెడ్డి (41 ), గంభీరావుపేట మండలం నర్మల గ్రామానికి చెందిన కస్తూరి సాయితేజ (24 ) ప్రస్తుతం ముస్తాబాద్ మండలం ముంపుకు గ్రామమైన మోరాయిపల్లి కి చెంది సిరిసిల్ల బివై నగర్ కి చెందిన అడెపు రవి అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని పగలు సమయాల్లో పట్టణంలో రెక్కీ చేసి తన స్నేహితులు సామల్ల బాలకిషన్, బోదాసు గోపి, వేముల సాయి చరణ్ రెడ్డి, గాజులవేణి అరుణ్ కుమార్, మూల అభిలాష్ లతో ఒక ముఠాగా ఏర్పడి రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.అడెపు రవి గతంలో 18 దొంగతనం కేసులలో జైలుకు వెళ్లి వచ్చినప్పటికీ వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాక మళ్లీ నేరాలకు పాల్పడలని నిర్ణయించుకుని,దొంగతనాలు చేస్తు బంగారు,వెండి ఆభరణాలను అమ్మితే వచ్చిన డబ్బులతో జల్సాలు చేయాలని నిర్ణయించుకున్నారు.అందులో భాగంగా తేది 26-04-2026 నుండి 21-05-2026 వరకు సిరిసిల్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు ఇండ్లలో రాత్రి సమయంలో తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడ్డారని ,ఇంటి యజమానుల ఫిర్యాదు మేరకు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా శనివారం నిందుతులు ఏదైనా పెద్ద దొంగతనం చేద్దామని అనుకోని ఆటోలో సిరిసిల్ల కు వస్తుండగా నమ్మదగిన సమాచారంతో సిరిసిల్లలోని ఎల్లమ్మ సర్కిల్ వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.అదుపులోకి తీసుకున్న నిందుతులను విచారించగా దొంగతనం చేసిన బంగారు ఆభరణాలు ముస్తాబాద్ లోని కస్తూరి సాయితేజ కి, కొన్ని బంగారు, వెండి ఆభరణాలు వేములవాడలోని శీలం సంతోష్ రెడ్డి కి అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసినామని చెప్పగా వారి వద్ద నుండి బంగారు వెండి ఆభరణాలు,నగదు,మోటార్ సైకిళ్ళు,ఆటో స్వాదిన పరుచుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.నిందుతులను పట్టుకోవడంలో కృషి చేసిన పట్టణ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది పుల్కం శ్రీనివాస్, శ్రీకాంత్ , మారుతి, రవి , నాంపెల్లి శ్రీనివాస్, నాగరాజు లను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.




# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాస్తవం : సిరిసిల్ల

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సుమారు 30 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కరీంనగర్‌లో గతంలో నిర్వహించిన జాబ్ మేళాల్లో ఎంపికైన అభ్యర్థులకు ఆది శ్రీనివాస్ నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజల సమస్యల పరిష్కారానికి 99 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నారని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని చెప్పారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం జాబ్ మేళాలను నిర్వహిస్తోందని, ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 70 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో గ్రూప్-1, ఉపాధ్యాయ నియామకాలు సహా పలు ఉద్యోగ నియామక ప్రక్రియలు చేపట్టామని మరిన్ని ఉద్యోగ నియామకాలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని వారి కోసం సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తున్నామని, పరిశ్రమలు స్థాపించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు అందిస్తున్నామని, యువతి యువకులు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



# శ్రీకృష్ణుడు తన సుదర్శన చక్రంతో 101 తప్పుకు శిశుపాలుడిని వధించాడు

## ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సప్తంగా సదరంలో పంచమ వేదంగా కీర్తించబడుతున్న మహా భారతం

## పరమాత్మున్ని తిట్టిన మోక్షం ఇస్తాడు

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

గురుసేవ చేసిన వారికి బ్రహ్మ లోకంలో స్థానం ఉంటుంది. బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ.పంచమ వేదంగా కీర్తించబడుతున్న మహా భారతాన్ని వేద వ్యాసుడు రచించాడు. ఇందులోని అన్ని పాత్రలు పరిశీలిస్తే నేటికీ ఏదోక రూపంలో కనిపిస్తాయని పెద్దల నమ్మకమని శ్రీ శృంగేరి శారద పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనం శ్రీశ్రీ శ్రీ సరస్వతీ గోవిందా రాజుల చారి టేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 20 వ తేదీ నుండి 28 వతేదీ వరకు శ్రీ మహాభారత జ్ఞాన యజ్ఞం నిర్వహించబడుతుంది.మహా భారతంలో పాండవులు, కౌరవులు, శ్రీ కృష్ణుడు మాత్రమే కాదు అనేక ముఖ్యమైన పాత్రలున్నాయి. శ్రీ విష్ణువు అవతారమైన కృష్ణుడుకి సంబంధించిన అనేక రహస్యాలు, కథలు మహాభారతంలో ఉన్నాయి. వీటి గురించి ప్రజలు తెలుసుకోవాలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు . వాటిలో ముఖ్యమైనది శ్రీ కృష్ణుడు, శిశుపాలుని మధ్య సంబంధం. అయితే ఈ కారణంగానే కాదు.. శ్రీ కృష్ణుడు శిశుపాలుడు 100 తప్పులు చేసే వరకూ ఎందుకు క్షమించాడు అన్న మరొక సందేశం చాలా మందికి కలుగుతుందన్నారు.శిశుపాలుడు శ్రీ కృష్ణుని మధ్య బావ బావమరిదిల సంబంధం ఉంది. శిశుపాలుడు ఛేది రాజ్య చక్రవర్తి ధర్మఘోషుని కుమారుడు. తల్లి వసుదేవుని సోదరి శ్రుతదేవి. అంటే శ్రీ కృష్ణుడి మేనత్త. శిశిపాలుడు పుట్టినప్పుడు.. చాలా వింతగా కనిపించాడు. ఆ సమయంలో శిశుపాలుడికి మూడు కళ్ళు, నాలుగు చేతులు ఉన్నాయి.పుట్టిన శిశివు వికృత రూపాన్ని చూసి అందరూ ఆశ్చర్యపోయారు. శ్రీ కృష్ణుడు తన ఒడిలోకి తీసుకున్నాడు. వెంటనే ఆ చిన్నారి పెద్దగా ఏడవడం మొదలు పెట్టాడు. అంతేకాదు ఎక్కువగా ఉన్న చేతులు, కళ్లు విడిపోయి నేలపై పడ్డాయి. ఇదంతా చూసిన శ్రీకృష్ణుని మేనత్త తన మేనల్లుడైన కృష్ణుడు పాదాలపై పడి ఏడవసాగింది.తన కాళ్ల మీద పడిన మేనత్తను లేవదీసిన శ్రీ కృష్ణుడు ఎందుకు ఏడుస్తున్నావు అని అడిగాడు. అప్పుడు శ్రుతదేవి తనకు పుట్టే పిల్లవాడు రాక్షస ప్రవృత్తితో ఉంటాడని.. ఎవరి ఒడిలోకి చేరిన తర్వాత అతని అదనపు అవయవాలు పడిపోతాయో.. ఆ వ్యక్తి చేతిలో తన కుమారుడి మరణం రాసి ఉందని జ్యోతిష్యులు చెప్పారని కృష్ణుడికి చెప్పింది. అంతేకాదు ఓ కృష్ణా నీ సొంత బావను చంపి మేనత్తకు గర్భ శోకాన్ని ఎలా ఇస్తావు.. కనుక నాకు ఒక మాట ఇవ్వు అంటూ కృష్ణుడిని అర్థించింది. అంతేకాదు శిశిపాలుడిని ఎల్లప్పుడూ రక్షిస్తానని.. చంపే ఆలోచన చేయనని తనకు వాగ్దానం చేయమని మేనల్లుడైన శ్రీకృష్ణుడిని ప్రార్థించింది.యాగంలో శ్రీ కృష్ణుడు శిశుపాలుడి వంద తప్పులను క్షమించాడు. శిశుపాలుడు 101 సారి అవమానించినప్పుడు... శ్రీకృష్ణుడు తన సుదర్శన చక్రంతో శిశుపాలుడిని వధించాడని భక్తులకు కళ్ళకు కట్టినట్లుగా శ్రవణం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి హారతి ఇచ్చారు నిర్వాహకులు పాల్గొన్న భక్తి జనానికి తీర్థప్రసాదాలు వితరణ అన్న ప్రసాద వితరణ చేశారు.శ్రీ మహాభారత జ్ఞాన యజ్ఞంలో తదితర గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు



వాస్తవం : శంకరపట్నం

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేంద్రంలో శనివారం మాజీ జెడ్పిటిసి, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శంకరపట్నం మండలం తాడికల్ గ్రామం నుండి కేశవపట్నం వరకు కాంగ్రెస్ శ్రేణులు , అభిమానులు బైక్ ర్యాలీ తీశారు. కేక్ కట్ చేసి స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి తిరుపతి, మత్స్య గిరింద్ర స్వామి ఆలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, సర్పంచులు, ఉప సర్పంచ్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ వేతనం పెంపుకోసం వీ వో ఏ ల సమ్మెబాట



వాస్తవం : ఇల్లంతకుంట

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గ్రామ సంఘాల సహాయకులు (వీఓఏ)లు శుక్రవారం నుంచి నిరవధిక సమ్మె బాట పట్టారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బైఠాయించి తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేపట్టారు. కనీస వేతనం రూ.20 వేలు చెల్లించాలని, సెర్పు ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని వీఓఏలు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతి, రూ.20 లక్షల సాధారణ, ఆరోగ్య బీమా, ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించాలని కోరుతు. 58 జీవోను సవరించి 58 ఏళ్లకు పదవీ విరమణ వయసు నిర్ణయించి రిటైర్మెంట్ ప్రయోజనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పదేళ్లుగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా మాకు కనీస వేతనం లేదు. ఉద్యోగ భద్రత లేదు. ప్రస్తుతం తగిన గౌరవ వేతనం లేకపోవడం విధుల నిర్వాహణకు అవసరమైన ట్యాబ్ వంటి సౌకర్యాలు అందక పోవడం ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి డిమాండ్లు నెరవేరే వరకు నిరవధిక సమ్మె విరమించేది లేదు" అని వీఓఏలు స్పష్టం చేశారు. ఈ ఆందోళనలో గొడుగు బాలలక్ష్మి అధ్యక్షురాలు బంగారు అంజలి, కార్యదర్శి మహంకాళి ఉమా రాణి, కోశాధికారి సహా మండలంలోని వీఓఏలు పాల్గొన్నారు.




# ప్రిన్సిపాల్ అప్పలనాయుడుకు డాక్టరేట్ పి.హెచ్.డి పట్టా

## నాలుగేళ్ల కృషి విజయవంతం



వాస్తవం : ఉమ్మడి జిల్లాల బ్యూరో

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఇందూర్ బిఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ అప్పల నాయుడు పీహెచ్డీ లో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. నాలుగేళ్లపాటు కష్టపడి ఎనలేని కృషి తో పరిశోధన చేసినందుకు గాను పి హెచ్ డి పట్టా అందుకున్నట్లు తెలిపారు. విద్యారంగంలో అంకితభావంతో, పరిశోధనపై ఉన్న ఆసక్తితో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ, పీహెచ్ డి పట్టాను అందుకున్నారు. " సెకండరీ పాఠశాల ఉపాధ్యాయులలో వ్యక్తిత్వానికి అనుసంధానంగా బోధనా సామర్థ్యం " అనే అంశంపై శ్రీధర్ యూనివర్సిటీ పిలాని రాజస్థాన్ నుంచి పట్టాను పొందారు. 2026 మే 23 వ తేదీన పిహెచ్ డి డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. ఈ పరిశోధనలో భాగంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన 200400 మంది ఉపాధ్యాయుల నుంచి నమూనాలు సేకరించారు పరిశోధనలు నాలుగు సంవత్సరాల పాటు కృషి చేయడం జరిగిందని డాక్టర్ నవీన్ కుమార్ పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తయినట్లు తెలిపారు. గత 26 సంవత్సరాలుగా బోధనా రంగంలో విశేష సేవలు అందిస్తున్న అప్పలనాయుడు విద్యా రంగంలో అంకితభావంతో పనిచేస్తూ వేల మంది విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసి ఆదర్శ ప్రిన్సిపాల్ గా విశేషంగా మన్ననలు అందుకుంటున్నారు ఆయన పరిశోధనకు లభించిన ఈ గుర్తింపుతో భవిష్యత్తులో విద్యా రంగంలో విశిష్టతను విశ్లేషించి పరిశోధనకు మార్గదర్శ కులు గా నిలుస్తారని పలువురు అభిప్రాయపడుతున్నారు. డా క్టరేట్ పిహెచ్డి పట్టాను అందుకున్న అప్పలనాయుడుకు కు టుంబ సభ్యులు కాలేజ్ మేనేజ్మెంట్ సహచర అధ్యాపకులు విద్యార్థు లు స్నేహితులు శ్రేయోభిలాషులు హృదయపూర్వకం గా అభిన ందనలు తెలిపారు. ఆయన విద్యా రంగంలో మరి న్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నామని అన్నారు.

# నాలా లీకేజ్ సమస్యను పరిష్కరింపజేసిన అధికారులు



వాస్తవం : జూబ్లీహిల్స్

ఎల్లారెడ్డి గూడ (శ్రీనగర్ కాలనీ ,డివిజన్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం) నాలా లీకేజీ అయినందువలన కాంగ్రెస్ పార్టీ నాయకుల, స్థానికుల వినతి మేరకు ఆ సమస్య ఉన్న ప్రాంతానికి వచ్చి, పరిశీలించి, కిందిస్థాయి సిబ్బందితో లీకేజీ పనులను పరిష్కరింపజేశారు వాటర్ వర్క్స్ మేనేజర్(ఎల్లారెడ్డి గూడ) శ్యామ్ . ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ హోదాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనగర్ కాలనీ డివిజన్ ముఖ్య నాయకులలో సి.కిరణ్ యాదవ్(పహిల్వాన్), మాజిద్ భాయ్, గొంటి సాయి యాదవ్, సయ్యద్ జావేద్, అహ్మద్, గొంటి విక్రమ్ యాదవ్, చిన్న ముధిరాజ్, చిన్న బాబు, మహేష్ ముధిరాజ్, రాము గౌడ్ తో పాటు బస్తీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిరణ్ యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే వి .నవీన్ యాదవ్ సూచనల మేరకు సంబంధిత అధికారులకు సమస్యను తెలిపామని, వారు వెంటనే స్పందించి లీకైన పైపు కు మరమ్మత్తులు (మరలా లీకేజీ కాకుండా)చేసి పరిష్కరించారు.

# మహిళల హక్కుల పరిరక్షణకు కృషి: సదాలక్ష్మి



వాస్తవం : రాజేంద్రనగర్

మహిళల హక్కుల పరిరక్షణ వారి సాధికారత కొరకు కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమితులైన రాజేంద్రనగర్ మహిళా నాయకురాలు, గ్రేస్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కుమారి ఆబేద్ సదాలక్ష్మి అన్నారు. శనివారం తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ వుమెన్ కార్యాలయంలో రాజేంద్రనగర్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వివిధ దళిత సంఘాల నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా ఎంపికైన ఆమెను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, హింస, వివక్షతను రూపుమాపడానికి మా వంతు కృషి ఎప్పుడు ఉంటుందని సదాలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో వనం నర్సింహా మాదిగ, కొరని దయానంద్, పోయిల జీవన్ దాస్, పోతురాజు యాదయ్య మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ, గుంటి సురేష్ మాదిగ, దాసరి రమేష్, పచ్చ శ్రీనివాస్, పచ్చ నర్సింగ్ రావు, గోల్కొండ రాజు కుమార్, ఎడ్లకాడి సూర్యం, కాచారి నర్సింగ్ రావు, గోల్కొండ లేవి రాజ్, మన్నె శేకర్, ఎడ్లకాడి చంద్ర శేకర్, నాగని సురేష్, కవ్వగూడెం జనార్దన్, గౌతమ్, బర్ల సుమన్, ఎడ్లకాడి అనిల్ కుమార్, రాము, గిరిబాబు, ఆనంద్, కెన్ని తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ



వాస్తవం : దూల్మిట్ట

జాలపల్లి గ్రామంలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణలో భాగంగా ఈరోజు ఉదయం 11:00 గంటలకు హుస్నాబాద్ ఏసీపీ సదానందం గ్రామంలో పర్యటించారు. ఫిర్యాదిదారుడు మరియు ప్రత్యక్ష సాక్షులను స్వయంగా విచారించారు. జాలపల్లి గ్రామానికి చెందిన నాగులపల్లి సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెతుకు పాపిరెడ్డి, మెతుకు సంజీవరెడ్డి మరియు మెతుకు భాస్కర్ రెడ్డి అనే ముగ్గురిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అట్టి కేసు విచారణ నిమిత్తం ఇవాళ ఏసీపీ సదానందం గ్రామానికి వచ్చి ఫిర్యాది నాగులపల్లి సంపత్తో పాటు ఘటనకు సంబంధించిన సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేశారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి పూర్తి ఆధారాలు సేకరించారు. దర్యాప్తును పారదర్శకంగా, త్వరితగతిన పూర్తి చేసి బాధితుడికి న్యాయం చేస్తామని, చట్ట ప్రకారం నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ తెలిపారు.